విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు,ఆదివారం 05,మార్చి 2023

తాళిబొట్టు పట్టు వస్త్రాల అందజేత

విశాలాంధ్ర-యాడికి: మండల పరిధిలోని పచ్చారుమేకలపల్లి గ్రామానికి చెందిన కాబోయే నూతన వధువరులైన ప్రవంతి రాజకుల్లాయప్ప లకు శనివారం రాయల చెరువు తేజ ఉమెన్ అండ్ రూరల్ ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ సొసైటీ నిర్వాహకులు పరిమి కృష్ణవేణి విక్రమ్ లు పెండ్లికి కావలసిన తాళిబొట్టు, పట్టు వస్త్రాలు, మెట్టెలు అందజేసి తమ ఔదార్యం చాటు కున్నారు. వధూవరులు తమ వివాహానికి సాయం అందించిన పరిమి కృష్ణవేణి విక్రమ్ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు.

విగ్రహ ఏర్పాటుకు విరాళం

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: బొమ్మనహాళ్ మండల పరిధిలోని కుర వల్లి గ్రామంలో వాల్మికి విగ్రహ ప్రతిష్ఠపన కార్యక్రమంలో అతిథిగా డి.హిరేహాల్ మండలం వైసిపి కన్వీనర్ ఎం.వన్నూర స్వామి హాజరై రామాయణం రచించినవాల్మికి మహర్షి విగ్రహం ఏర్పాటు చేసిన కమిటి పెద్దల సమక్షంలో తమ వంతు సహకారంగా 10,200 రూపాయిలు నగదు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో రాళ్ల తిమ్మరెడ్డి, గొల్ల సురేష్, విగ్రహ కమిటి పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

తాగు నీటి బోరుకు మరమ్మతులు

విశాలాంధ్ర-విడపనకల్లు: మండల పరిధిలోని పెంచులపాడు

గ్రామంలో గ్రామ ప్రజలకు వేసవి కాలంలో తాగునీటి అవ సరాల రీత్యా గ్రామ సర్పంచ్ నాగేపల్లి పార్వతి, వైసిపి నాయకులు కేశన్న శనివారం తాగునీటి మోటార్‌కు వైండింగ్ మరమ్మత్తులు చేయించారు.

జొన్న పంట కొనుగోలుపై అవగాహన

విశాలాంధ్ర-విడపనకల్లు: మండల పరిధిలోని గ్రామంలో జొన్న కొనుగోలు పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి డీఎం నీలమయ్య, స్థానిక మండల తాహసిల్దార్ బ్రహ్మయ్య, వ్యవ సాయ అధికారి హెచ్ పెన్నయ్య, సొసైటీ చైర్మన్ బి శ్రీరాములు కలిసి పాల్తూరు గ్రామంలోని రైతు భరోసా కేంద్రంలో రైతుల కలిసి సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో అధికారులు మాట్లాడుతూ రైతుల కు ప్రభుత్వం ప్రకటించిన రూ. 2,990 మద్దతు ధరతో క్వింటా కొనుగోలు చేస్తామని రైతులకు తెలిపారు. మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ గోవిందరెడ్డి, వీఆర్వో పక్కిరప్ప, వ్యవసాయ శాఖ సిబ్బంది మెర్సీ సౌందర్య, ముత్యాలు,సొసైటీ సిబ్బంది గ్రామ రైతులు పాల్గొన్నారు.

8న ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-ఉరవకొండ: ఈనెల 8 వ తేదీన ఉరవకొండ మండల కేంద్రంలోని శ్రీ వాణి విద్యా నికేతన్ పాఠశాలలో దివంగత వసికేరి గోపీనాథ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ట్రస్టు సభ్యులు పలువురు స్థానిక ప్రజా ప్రతినిధులు పేర్కొన్నారు. వైద్య శిబిరానికి సంబంధించిన పోస్టర్లను శనివారం ఉరవకొండలో విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతారాం ఆస్పత్రి వారి సౌజన్యంతో ఈ వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. గుండె, కంటి ఆపరేషన్లు, మోకాలు, భుజము, మెడకు సంబంధించిన సమస్యలకు శస్త్ర చికిత్సలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చారిటబుల్ ట్రస్ట్ వైస్ చైర్మన్ వసికేరి మల్లికార్జున, ఎంపీపీ చందా చంద్రమ్మ, వైస్ ఎంపీపీ నరసింహులు, వైసిపి ఉరవ కొండ పట్టణ కన్వీనర్ ఓబులేసు, బసవరాజు, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటేశులు, గోవిందు, ఆసిఫ్, టౌన్ బ్యాంక్ డైరెక్టర్ ఎర్రిస్వామి,, ప్రకాష్, ఎంపీటీసీ సభ్యులు ఈడిగ ప్రసాద్, వన్నూరు సాహెబ్, డొకారి హనుమంతు, వార్డ్ సభ్యులు ప్రభాకర్, ఓబులమ్మ, ఓబులేసు,వైసిపి నాయకులు అంజనేయులు, బీమా, జోగివిజయ్, రామిరెడ్డి, శర్మస్ , పాల్గొన్నారు.

పల్లకి సేవలో నరసింహుడు

విశాలాంధ్ర-ఉరవకొండ: మండలంలోని పెన్నహోబిలం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శనివారం స్వామి వారి పల్లకి సేవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ముందుగా స్వామివారి మూల విరా ట్‌కు ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం శ్రీదేవి,భూదేవి సమే త ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలతో అలంకరించి పల్లకీలో మేళతాళాల మధ్య ఆలయం చుట్టూ ఊరేగించారు. ఆలయ ఈఓ విజయ్ కుమార్, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

విశాలాంధ్ర-రాప్తాడు: అక్రమంగా సేకరించి కర్నాటకకు తరలించడానికి నిల్వ ఉంచిన 40.85 క్వింటాళ్ల ప్రజా పంపిణీ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నామని సీఎస్డీటీ జ్యోతి తెలిపారు. ప్రజా పంపిణీ బియ్యం యొక్క అక్రమ సేకరణ మరియు నిల్వకు పాల్పడిన నిందితుడిని అనంతపురం విజిలెన్స్,ఎన్ఫోర్స్మెంట్ అధికారులు పట్టుకుని రాప్తాడు పోలీసులకు అప్పగించారన్నారు. జిల్లా విజిలెన్స్ , ఎన్ఫోర్స్మెంట్ ఇన్చార్జి ఎస్పీ కె. తిరుమలేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు అనంతపురం విజిలెన్స్, ఎన్ఫోర్స్ మెంట్ డీఎస్పీ జి.వీరరాఘవరెడ్డి పర్యవేక్షణలో ఎస్ఐ శేషగిరి, ఏఓ వాసు ప్రకాష్, రాప్తాడు సీఎస్డీటీ జ్యోతికి వచ్చిన పక్కా సమాచారంతో శనివారం ఉదయం రాప్తాడు గ్రామంలోని మెయిన్ బజారులో ఉన్న కె.మల్లికార్జునను బియ్యం యజమానిగా గుర్తించి ఇంటి నెం.7/725 పై దాడులు నిర్వహించి అక్రమంగా సేకరించి కర్నాటకకు తరలించడానికి నిల్వ ఉంచిన 40.85 క్వింటాళ్ల ప్రజా పంపిణీ బియ్యం ను సీజ్ చేశామన్నారు.

ఘర్షణలో ఒకరి మృతి.. నలుగురికి గాయాలు

విశాలాంధ్ర-గుంతకల్లు : గుత్తి పట్టణం లోని జంగాల కాలనీ లో శనివారం ఇరువర్గాలు మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఒక వర్గం మరో వర్గం పై కత్తులతో దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో జమ్మన్న అనే వ్యక్తి మృతి చెందగా మరో నలుగురు గాయపడ్డారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఉద్యమ పట్టుభద్రుల అభ్యర్థులను గెలిపించండి

విశాలాంధ్ర- రాయదుర్గం: ఉద్యమ పట్టుభద్రుల అభ్యర్థులను కత్తి నరసింహారెడ్డి పోతుల నాగరాజు మొదటి ఓటు ప్రాధాన్యత ఇవ్వాలని రాయదుర్గం పట్టణంలోని శనివారం సీపీఐ కార్యాలయంలో పాత్రికేయ సమావేశం ఏర్పాటు చేశారు. సీపీఐ తాలుకా కార్యదర్శి ఎం నాగార్జున, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున, వామపక్ష పార్టీలు బలపరుస్తున్నటువంటి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డిని, అదేవిధంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ డాక్టర్ పోతుల నాగరాజు గెలిపించాలి అని వారు కోరారు. ఈ సందర్భంగా వామపక్ష నాయకులు

మాట్లాడుతూ అంకిత భావంతో చిత్తశుద్ధి కలిగి ఆధ్యాపక మరియు ఉపాధ్యాయుల విద్యారంగ సమస్యల పట్ల సంపూర్ణ అవగాహన కలిగి వాటి పరిష్కారానికి మన గళాన్ని తన గళంగా మన వాడిని తన వాణిగా చేసుకుని పోరాడుతూ అధ్యాపక, ఉపాధ్యాయ ఉద్యమ, సంఘాల ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తున్న కత్తి నరసింహారెడ్డి సాధారణ రైతు కుటుంబం నుంచి వచ్చి విద్యార్థి దశనుండే విద్యార్థి సంఘం నేతగా సమస్యలపై ఉద్యమించి ప్రభుత్వ ఉపాధ్యాయునిగా 28 ఏళ్ల పాటుపనిచేశారని గుర్తు చేశారు. ఎమ్మెల్సీ పదవీకాలం సైతం నిజాయితీగా నిబద్ధతతో పనిచేయడం ఒకరోజు కూడా శాసనమండలి సమావేశాలకు గైహాజరు కాకుండా 500 పైచిలుకు సమస్యలను వివిధ రూపాలలో లేవనెత్తడం ఇలా అనేక విధాలుగా తన శక్తి వంచన లేకుండా పనిచేసే నిజాయితీ గల వ్యక్తి కత్తి నరసింహారెడ్డి అని తెలిపారు. ఏఐఎస్ఎఫ్ అంజి, ఏఐవైఎఫ్ కొట్రేష్, పట్టణ ఇన్చార్జి నరసింహులు, దుర్గన్న, తిప్పేస్వామి, తదితరులు సీఐటీయూ రమేష్, ఎస్ఎఫ్ఐ వంశి తదితరులు నాయకులు పాల్గొన్నారు.

వైభవంగా వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ఠ

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండల పరిధిలోని కురవల్లి గ్రామము లో శనివారం వాల్మికి సమాజం వారు ఏర్పాటు చేసిన వాల్మికి మహర్షి విగ్రహ ప్రతిష్ఠపన వేద మంత్రోత్స చ రణాల మధ్య వైభవంగా జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథులు రాష్ట్ర ప్రభుత్వ విప్, రాయదుర్గం శాసన సభ్యులు కాపు రామచంద్రారెడ్డి, మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు, జిల్లా పరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మ, రాష్ట్ర వైసిపి రైతు భరోసా విభాగం కార్యదర్శి గౌని ఉపేంద్ర రెడ్డి, రాయదుర్గం తాలూకా వాల్మీకి సంఘాధ్యక్షులు బండి కిష్టప్ప తదితరులు

హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువులు వ్యక్తులు మాట్లాడుతూ రామాయణాన్ని రచించిన వాల్మీకి మహర్షి ప్రపంచానికే వెలుగునిచ్చారని, అలాంటి మహనీయుని విగ్రహాన్ని దర్శించుకోవడం తమ పూర్వజన్మ సుకృతమని తెలిపారు. వాల్మీకి సోదరులు వాల్మీకి మహర్షి అడుగుజాడల్లో నడవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సోదరులు, టిడిపి, వైయస్సార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించండి

విశాలాంధ్ర-బ్యూరో అనంతపురం: పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహ రెడ్డి, పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని శనివారం ఉదయం అనంతపురం నగరంలో ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల, జూనియర్ కళాశాల, శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో సీపీఐ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డి వరుస సంఖ్య 3, పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజు వరస సంఖ్య 27 అని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఓబులేసు, ఎస్టీయూ రాష్ట్ర నాయకులు సుదీర్, నాగేశ్వరరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్, సత్యసాయి జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్, సహాయ కార్యదర్శిలు నారాయణస్వామి, మల్లికార్జున, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి రాజారెడి, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జాన్సన్ బాబు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రాజేష్ ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కుల్లాయస్వామి ఎస్టీయూ జిల్లా కార్యదర్శి రమణరెడ్డి, సిపిఐ నగర కార్యదర్శి శ్రీరాములు, మల్లికార్జున కృష్ణుడు ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు కల్లప్ప అంకన్న ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు కుల్లాయి స్వామి జిల్లా కార్యవర్గ సభ్యులు నరసింహ యాదవ్ నాయకులు రజిని నటరాజ్ నగర కార్యవర్గ సభ్యులు నాయకులు పాల్గొన్నారు.

గుంతకల్లు : పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డి పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ అభ్యర్థి పోతుల నాగరాజు బ్యాలెట్ 27 నెంబర్ కు మొదటి ప్రాధాన్యత తో ఓటు వేసి గెలిపించాలని శనివారం పట్టణ సిపిఐ ఆధ్వర్యంలో ఏఐఎస్ ఎఫ్ నాయకులు మొదటిగా పట్టణంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్, పట్టణంలో ప్రచారం చేశారు. సీపీఐ పట్టణ కార్యదర్శి ఎస్.గోపీనాథ్ ,మండల కార్యదర్శి రాము రాయల్ పాల్గొన్నారు. ఏఐవైఎఫ్ మాజీ నాయకులు మల్లయ్య, ఏఐఎస్ఎఫ్ నియోజవర్గ నియోజకవర్గ ఆర్గనైజింగ్ కార్యదర్శి వినోద్, సిపిఐ నాయకులు బాబా ఫక్రుద్దీన్, శ్రీనివాసులు ఏఐఎస్ఎఫ్ పట్టణ నాయకులు శిక్షావలి, శివమణి, రాజేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విడపనకల్లు: పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ పోతుల నాగరాజు ని గెలిపించాలని మొదటి(1) ప్రాధాన్యత ఓటుతో వేసి వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించి, పిడిఎఫ్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని శనివారం విడపనకల్లు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎంపిపి పాఠశాల నందు ఏఐటీయూసీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చెన్న రాయుడు పాఠశాల నందు ఉపాధ్యాయులకు విస్తృతంగా ఓటర్ మహాశయులను అభ్యర్థించారు.

డి.హీరేహాళ్: పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి, పట్టుభద్ర ఎమ్మెల్సీ పోతుల నాగరాజుని మొదటి(1) ప్రాధాన్యత ఓటుతో వేసి వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సిపిఐ తాలుకా కార్యదర్శి ఎం. నాగార్జున శనివారం మండల కేంద్రంలోని డి.హీరేహాళ్, మండల పరిధిలోని సోమలాపురంగ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఏఐటీయూసీ మాజీ నాయకులు నాగార్జున, ఏఐఎస్ఎఫ్ తాలూకా అధ్యక్షుడు అంజి, రైతు సంఘం నాయకులు నర్సింహులు , తిప్పేస్వామి, రఘు, మంజు తదితరులు పాల్గొన్నారు.

ఉరవకొండ: పిడిఎఫ్ తరపున పశ్చిమ రాయలసీమ పట్టభద్రులు ఎమ్మెల్సీ అభ్యర్థిలు గా పోతుల నాగరాజు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నర్సింహారెడ్డి బరిలో ఉన్నారని మీ అమూల్యమైన మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని కోరుతూ శనివారం వజ్రకరూరు మండలంలో సిపిఐ అనుబంధ ప్రజా సంఘాల నాయకులు ప్రభుత్వ, ప్రైవేటు, కళాశాలలతో పాటు ప్రభుత్వ కార్యాలయాలలో ప్రచారం చేపట్టారు. దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున, ఉరవకొండ నియోజకవర్గ రైతు సంఘం నాయకులు సుల్తాన్, శ్రీధర్, హనుమంతు, నాగరాజు తదితరులు ఈ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.

వ్యాధి నిరోదక టీకాతో ఉత్తమ ఫలితాలు

విశాలాంధ్ర-రాప్తాడు: చిన్న పిల్లలకు సోకే ప్రాణాంతక వ్యాధుల నిర్మూలనలో వ్యాధినిరోదక టీకాలు ఉత్తమ ఫలితాలు ఇస్తున్నాయని డీఎంహెచ్ఓ వీరబ్బయ్య దొర తెలిపారు. శనివారం ప్రసన్నాయపల్లి పంచాయతీ చిన్మయనగర్ లో జరుగుతున్న టీకా కార్యక్రమాన్ని డీఐఓ డాక్టర్ యుగంధర్ తో కలిసి పరిశీలించారు. తట్టు టీకాల ఆవశ్యకత గురించి తల్లులకు తెలియజేశారు. తట్టు టీకా పిల్లలకు వేయించని కారణంగా కొన్ని ప్రాంతాల్లో వ్యాధి తీవ్రరూపం దాల్చిన అంశాన్ని ఆయన గుర్తుచేశారు. పిల్లలకు ఉచితంగా వేసే తట్టు టీకాను పిల్లలు పుట్టిన 9, 15 నెలల వయస్సులో తప్పక ఇప్పించాలన్నారు. తట్టు ఎక్కువగా ఐదు సంవత్సరాలలోపు వయస్సులోపు పిల్లలకు సోకే పురాతన, ప్రాణాంతక వైరస్ కారక వ్యాధి అని, వాంతులు, విరేచనాలు, న్యుమోనియా, మెద డుకు ఇన్ఫెక్షన్ సోకి ప్రాణాంతకం కావచ్చని, తేలికపాటి జ్వరం, జలుబు, దగ్గు, తుమ్ములు, ముక్కు కారడం, చర్మంపై దద్దుర్లు ఇవి తట్టు లక్షణాలని అన్నారు. దీనికి విశ్రాంతి, ద్రవాహారాలిస్తూ జ్వరాన్ని అదుపులో ఉంచుకుంటూ...దగ్గర్లోని ప్రభుత్వ వైద్యాధికారిని సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ మనోజ్, ఎంఎల్హెచ్పీ ప్రసన్నకుమారి, ఏఎన్ఎం చంద్రకళ, అంగన్వాడీ టీచర్ యల్లమ్మ, ఆయా విజయలక్ష్మీ, ఆశా కార్యకర్తలు శివలక్ష్మి, నాగేంద్రమ్మ, లక్ష్మీ, ఈరమ్మ తదితరులు ఉన్నారు.

టిపిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్యన్నదాన సేవలు

విశాలాంధ్ర-గుంతకల్లు: పవిత్రమైన పుణ్యక్షేత్రం కసాపురంలో నూతనంగా నిర్మాణం చేపట్టిన లక్ష్మీ నారాయణస్వామి ఆలయ నిర్మాణం కార్య క్రమంలో భాగంగా నెలరోజులుగా మొదలు పెట్టిన నిత్య అన్నదాన కార్యక్రమం నేటికీ భక్తు లలో విశేష స్పందన వచ్చింది శనివారం టిపిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్య అన్నదానానికి దాత ఓం శాంతి ప్రసాద్ 50వేల 116 లు విరా ళం టిపిఆర్ వ్యవస్థాపకులు తలారి పరుశు రాముడికి అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు కసాపురం పోలీస్ స్టేషన్ ఎస్ఐ గోపాలుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారి చేతుల మీదుగా భక్తులకు అన్నం వడ్డిం చారు. మల్లికార్జునస్వామి, సత్య, శకుంతల, గంగ ,వాణి, సరోజ ,ధ్యాన, రాము, ఆటో రాము, రవి ,నాగప్ప ,హనుమప్ప ఆలయ సేవ నిర్వాహకులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించి ఆదర్శంగా నిలుద్దాం

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: మహిళలందరూ అన్నిరంగాల్లో ఎదుగుతూ అనేక మందికి ఆదర్శంగా నిలవాలని మిస్సెస్ ఇండియా టైటిల్ డాక్టర్స్ సుప్రజ, పిలుపునిచ్చారు. కుందుర్పిలో అభయ ఫౌండేషన్ సహకారంతో ఎస్కేచారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళలకు ఉచితటైలరింగ్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు . శనివారం మిస్సెస్ ఇండియా టైటిల్ విజేత డాక్టర్ సుప్రజ,అనంతపురం జిల్లా చిన్న పిల్లల వైద్యురాలు డాక్టర్ హేమలత,ఎస్.కె చారిటబుల్ వ్యవస్థాపకులు ప్రముఖ గాయకుడు లెనిన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నేటికంప్యూటర్ సమాజంలో గ్రామీణప్రాంతాల్లో అనేక కుటుంబాలు ఉన్నత చదువులు చదువుకోలేక ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారన్నారు ప్రధానంగా మహిళలు స్వయం ఉపాధితో బాసటగా నిలవాలన్నారు.

అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవవేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి మహిళలకు పంచి సంబరాలు చేసుకున్నారు. అంతరం సింగల్ విండోసొసైటీ ఆవరణంలో మొక్కనాటారు. ఈకార్యక్రమంలో ఎస్.కె చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు టి.రాజు,ప్రోగ్రాం కోఆర్డినేటర్ దిలీప్ కుమార్,శిక్షకురాలు అంబుజా,చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు ఉమాదేవి,యశోద, సావిత్రమ్మ,శిక్షణ పొందుతున్న మహిళలు పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న బాలుడికి రక్తదానం

విశాలాంధ్ర-గుంతకల్లు : అత్యవసర పరిస్థితుల్లో ఎంతో విలువైన రక్తం దానం చేసి ప్రాణదాతలు గా నిలుస్తున్న గోపి బ్లడ్ బ్యాంక్ లో మరోసారి అత్యవసర పరిsత ్థితుల్లో చికిత్స పొందుతున్న 4 సంవ త్సరాల బాబుకి బి పాజిటివ్ రక్తం ను లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ గోపి బ్లడ్ బ్యాంకులో రక్తదానం చేశారు శనివారం పట్టణంలోని పిఎస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలుడికి రక్తదానం చేసినందుకు తల్లిదండ్రులు ధన్యవాదాలు తెలిపారు సహాయ కార్యదర్శి పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలలో విజయమే లక్ష్యం

విశాలాంధ్ర-తాడిపత్రి: ఎమ్మెల్సీ ఎన్నికలలో బీజేపీ విజయమే లక్ష్యంగా ముందుకు వెళ్తామని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు పేర్కొన్నారు. పట్టణంలోని ఏపీఆర్ ప్యారడైజ్ లో శనివారము బిజెపి పార్టీ పట్టభద్రుల శాసన మండలి ఎన్నికల సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు రాష్ట్ర కార్యదర్శి చిరంజీవి జిల్లా అధ్యక్షులు తమ్మి రెడ్డి శ్రీనివాసులు ఎమ్మెల్సీ అభ్యర్థి నగరూరు రాఘవేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలలో మోడీ నాయకత్వంలో చేసిన అభివృద్ధి ప్రధాన తారక మంత్రంగా ముందుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంకాల్ రెడ్డి రాష్ట్ర నాయకులు అంబటి రామకృష్ణారెడ్డి ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు రామాంజనేయులు నియోజకవర్గ ఇంచార్జ్ రంగనాథరెడ్డి బిజెపి పట్టణ అధ్యక్షుడు ఆంజనేయులు మండల అధ్యక్షులు రాంబాబు కార్యదర్శి శేషానంద రెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో సీఎం జగన్ కు ఓటమిభయం పట్టుకుంది

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్: శాసన మండలి ఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఓటమి భయం వెంటాడుతోందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్ ఎద్దేవా చేశారు. ఈమేరకు శనివారం కామ్రేడ్ నీలం రాజశేఖర రెడ్డి భవన్ లో ఆపార్టీ నాయకులతో కలసి ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరపకుండా ఓవైపు వాలెంటీర్లు, వారిపై అదనపు

అధికారులు, మంత్రులు, ఎంపిలు,ఎమ్మెల్యేలను రంగంలోకి దింపాడని వైసీపీ అభ్యర్థుల గెలుపుకు అడ్డదారులు తొక్కుతున్నాడని మండిపడ్డారు. ఇది గమనించిన ఎన్నికల సంఘం విద్యాశాఖ అధికారి ఆర్జేడీ ప్రతాప్ రెడ్డిని జిల్లా కేంద్రానికి రానివ్వకుండా ఆదేశాలు జారీ చేసిందని గుర్తు చేశారు. అధికార పార్టీ మంత్రులు ఎంపిలు ఎమ్మెల్యేలు ఇళ్ళిల్లు తిరుగుతూ పట్ట భద్రులను ఓట్లు అడుక్కుంటున్నారని ఓటమి భయంతోనే ప్రజా ప్రతినిధులు రోడ్డున పడ్డారని విమర్శించారు.వైసిపి ప్రభుత్వం ఉపాధ్యాయ,ఉద్యోగుల హక్కులను కాలరాసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓవైపు ఓటుకు 5 వేల రూపాయలు ఇస్తామంటూనే మరోవైపు ఓటర్లను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని అధికార పార్టీపై ధ్వజమెత్తారు. తమ అభ్యర్థులకు ఓట్లు వెయ్యని పక్షంలో ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలను సీఎం జగన్ బెదిరిస్తున్నాడని ఏకరువు పెట్టారు. గతంలో శాసన మండలి సహా ఎమ్మెల్సీలు సైతం అవసరం లేదని వాటి రద్దు కోసం అసెంబ్లీ తీర్మానంతో సిఫార్సు చేసి కేంద్రానికి పంపిన వైసిపి ప్రభుత్వానికి ప్రస్తుత ఎన్నికల్లో పోటీ చేసే నైతిక హక్కు లేదని తూర్పారబట్టారు. ఉపాధ్యాయులు,ఉద్యోగుల సమస్యలను సీఎం జగన్ నాలుగేళ్ల పాలనలో ఏనాడూ పట్టించుకున్న పాపాన పోలేదని ఘాటుగా వ్యాఖ్యానించారు. కనీసం ఇచ్చిన హామీలు సైతం అమలు చేయలేక పోయాడని ఎద్దేవా చేశారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు తమసమస్యలపై విజయ వాడలో ధర్నాకు వెళ్తుంటే నిర్ధాక్షిణ్యంగా ఎక్కడికక్కడ పోలీసులతో అడ్డగించి వారిని ఇబ్బందులకు గురిచేశాడని సీఎం జగన్ పై విరుచుకు పడ్డారు. ఉపాధ్యాయులు ఉద్యోగులను అడ్డగించిన వైసీపీ నాయకులు సిగ్గు లేకుండా ఏ ముఖంతో ఓటు అడుగుతున్నారని సూటిగా ప్రశ్నించారు. ఉపాధ్యాయుల మనోభావాలను గౌరవించకుండా, పట్టభద్రులకు నిరుద్యోగ సమస్యను పరిష్కరించకుండా నిర్లక్ష్యం ప్రదర్శించిన వైసిపి ప్రభుత్వానికి సరైన గుణపాఠం చెప్పేందుకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహా రెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజు ను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించి శాసన మండలికి పంపించాలన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించండి

విశాలాంధ్ర-శెట్టూరు: పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పిడిఎఫ్ అభ్యర్థి కత్తి నరసిం హారెడ్డి, పట్ట భద్రులైన శాసన

మండలికి పోటీ చేస్తున్న పోతుల నాగరాజు మొదటి ప్రాధాన్యత ఓటు గెలిపించాలని శనివారం మండలంలో చెర్లోపల్లి, మంగం పల్లి, యాటకల్లు, బొచ్చుపల్లి, చిన్నంపల్లి, మా కొడికి, లక్ష్మంపల్లి, ములకలేడు, కనకూరు, గ్రామంలో జిల్లా ఉన్నత పాఠశాల నందు పిడిఎఫ్ బల పరిచిన అభ్యర్థులను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి గోపాల్, సహాయ కార్యదర్శి మహాదేవ రైతు సంఘం తాలూకా కార్యదర్శి నరసింహులు, మండల కార్య దర్శి జయరాములు, తిమ్మరాయుడు, ధనంజయ, వలి, ఏ ఎస్ ఎఫ్ నాయకులు శ్రీధర్ పాల్గొన్నారు.

GUNTAKAL MUNICIPALITY
e procurement Short Tender Notice

S.No	e-Tender Notification No	Name of the work	Estimate Cost Amt.
1	43/2022/GENERAL FUNDS/E3 dated: 04.03.2023 2nd Call	Providing of CC Patches for Pot Holes at 1 to 9", 10 to 14, 15th 16, 18, 20, 21, 22, 23. 24, 25, 26, 27,27, 28 26th to 33rd Sachivalayam 4 Nos.	Rs. 3.60 to 10.00 lakhs
2	44/2022/GENERAL FUNDS/E3 dated: 04.03.2023 2nd Call	Engaging of Hire vehicles to Municipal Chairperson. Municipal Commissioner, Municipal Engineer.. Engaging of Skilled Operators 2 Nos	Rs 3.75 to 12.60
3	45/2022/GENERAL FUNDS/E3 dated: 04.03.2023	Repairs and Manintenance of Community Tollet, at Vegatable Market. S/d of 10 HP Horizontal spilt motor.Maintence of Central Ligithing electrical poles, S/d of various sizes of pipe materials. Manufacture & s/d of valve rods. Engaging of Hire Tankers. Auto Vehicels servicing Platform-10 Nos	Rs 1.80 to 10.00 lakhs
4	37/2022/GENERAL FUNDS/E3 dated: 04.03.2023 2nd Call	Engaging of Hire Culfer machine - 1 Nos	Rs 1.80 to

Further details can been seen at e-procurement market place i.e.. www.tender.apeprocurement.gov.in

Sd/-B. Seshanna Commissioner. Guntakal Municipality

బాల సదన్ హాస్టల్ తనిఖీ

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని బాలసదన్ హాస్టల్ను శనివారం ఆకస్మికంగా ఏపీ రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ అమరావతి ఆదేశాల మేరకు తనిఖీ నిర్వహించడం జరిగిందని మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జ్ ఏ.గీతావాణి, జూనియర్ సివిల్ జడ్జ్ కే.రమ్య సాయి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు హాస్టల్లోని అన్ని గదులను వారు పరిశీలించారు. విద్యార్థులకు గల వసతులను గూర్చి నేరుగా విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు. భోజనం ఎలా ఉంది? నాణ్యతగా ఉందా? లేదా?, ఏమైనా సమస్యలు ఉన్నాయా అన్న వివరాలను వారు ఆరా తీశారు. విద్యార్థులకు నాణ్యతతో కూడిన భోజనాన్ని పంపిణీ చేయాలని హాస్టల్ వార్డెన్ కు సూచించారు. ప్రతి బాలిక ఉన్నత విద్యను అభ్యసించినప్పుడే తల్లిదండ్రులకు మంచి గుర్తింపు లభిస్తుందని వారు తెలియజేశారు. లాయర్ బాలసుందరి, హాస్టల్ వార్డెన్, విద్యార్థులు పాల్గొన్నారు.

పెంచిన వంట గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి

విశాలాంధ్ర-ముదిగుబ్బ: పెంచిన వంట గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని శనివారం ముదిగుబ్బ సిపిఐ నాయకులు తాహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టి అనంతరం తాహసిల్దార్ నాగేందర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ దేశంలో పేదరికం పెరిగేందుకు కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలే ముఖ్య కారణం అని, నిత్యవసర వస్తువులైన పెట్రోల్, డీజిల్, గ్యాస్ మొదలగు వాటి ధరలు అన్నింటిని నిత్యం పెంచుతూ ప్రజల పైన మోయలేని భారాన్ని మోపుతున్నారని, పేద, మధ్యతరగతి ప్రజల నడ్డి విరుస్తున్నారు. కనుక ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే పెంచిన వంట గ్యాస్ ధరలను తగ్గించి ప్రజలకు కాస్తయినా ఉపశమనం కలిగించాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముదిగుబ్బ మండల సిపిఐ కార్యదర్శి లక్ష్మీనారాయణ, టౌన్ కార్యదర్శి తిప్పయ్య, బాబు, కిష్టయ్య, అదేప్ప , మహమ్మద్ అలీ, వెంకటనారాయణ, అంజి నాయక్, ఈశ్వరయ్య నాయక్, శ్రీరాములు తదితర సీపీఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పౌష్టికాహారంపై అవగాహన

విశాలాంధ్ర -బుక్కపట్నం: మండల కేంద్రంలోని గర్భవతులకు బాలింతలకు శనివారం ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది వ్యాధి నిరోధక టీకాలపై అవగాహన కల్పించారు . ఈ సందర్భంగా ఆర్ బి కే ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నివేదిత మాట్లాడుతూ గర్భిణీ స్త్రీగా ఉన్నప్పుడే మంచి పౌష్టికాహారం తీసుకోవాలని, వ్యాధి నిరోధక టీకాలు క్రమం తప్పకుండా వాడాలని అంగన్వాడి కేంద్రాల ద్వారా లభించు పోషకాహారాలు వైద్యుల సలహా మేరకు తీసుకోవాలని తెలిపారు. హెల్త్ సూపర్వైజర్ లింగ రామ్మోహన్ , సిబ్బంది విజయ్ , మురళి గౌడ్, అంగన్వాడి, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

నేత్రదానం చేసిన యువకుడు

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని తేరు బజారులో గల నిచ్చెన మెట్ల ప్రదీప్ కుమార్ (37) గుండెపోటుతో శనివారం ఉదయం మృతి చెందారు. మృతుని అన్న ప్రవీణ్ కుమార్ యువర్ ఫౌండేషన్ వారికి నేత్రదానం కొరకు సమాచారాన్ని అందించారు. దీంతో యువర్ ఫౌండేషన్ అధ్యక్షులు వైకే. శ్రీనివాసులు, కార్యదర్శి సుకుమార్ తో పాటు జిల్లా అంధత్వ నివారణ సంస్థ టెక్ని షియన్ శ్రీకాంత్ సంఘటనా స్థలానికి చేరుకొని నేత్ర సేకరణ చేశారు. అనంతరం అధ్యక్షులు వై కే శ్రీనివాసులు, ఫౌండేషన్ ప్రతినిధులు ఆ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. సభ్యులు రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

అవినీతి ప్రశ్నించినందుకే కక్ష సాధింపు

విశాలాంధ్ర-పరిగి: మండలంలోని కోడిగెనహళ్లి నందు ఉన్న ఏపీ గురుకుల కళాశాల నందు అవినీతి అక్రమాలు జరుగుతున్నందున నేను ప్రశ్నించినందుకే నన్ను విధుల నుంచి తొలగించారని నాకు న్యాయం కావాలని పరిగి తాహసిల్దార్ సౌజన్య లక్ష్మికి శనివారం బాధితురాలు సుజాత వినతి పత్రాన్ని సమర్పించారు. కళాశాలలో కాంటాక్ట్ బేస్ మీద పనిచేస్తున్నటువంటి సబితరాణి బయట ఏఎమ్ లింగన్న బీఈడీ కాలేజీలో కూడా పనిచేస్తూ ప్రిన్సిపాల్ మరియు సబితరాణి కుమ్మక్కై అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నందున వాటిని ప్రశ్నించినందుకు నన్ను తొలగించారని, కళాశాలకు చెడ్డ పేరు రాకుండా చూడాల్సిన బాధ్యత మండల అధికారులపై ఉన్నదని ఆమె తెలిపారు. పూర్తిస్థాయిలో విచారణ చేస్తే వారి అక్రమాలు రెండు చోట్ల ఉద్యోగాలు చేసే వివరాలు తెలుస్తాయని, వీటిపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని కోరారు.

ఖైదీల పట్ల ప్రత్యేక చర్యలు చేపట్టండి

విశాలాంధ్ర - హిందూపురం : సబ్ జైల్లోకి వచ్చే ఖైదీలపై అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, స్థానిక అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ రాజ్యలక్ష్మి సూచించారు. శనివారం స్థానిక సబ్ జైలును ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జైలులో ఉంటున్న ఖైదీలతో ఏఏ కేసుల్లో నిందితులుగా ఉన్నారని, ఎప్పటినుండి ఉన్నారని, న్యాయవాదులను ఏర్పాటు చేసుకున్నారా తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జైలర్ చంద్రశేఖర్, న్యాయవాదులు సిద్ధూ, కృష్ణమూర్తి, జ్ఞానేష్, రవికుమార్, లోక్ అదాలత్ శారద తోపాటు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-కొత్తచెరువు: జాతీయ ఉపాధి పథకం కింద చేపట్టే పనులను గ్రామీణ ప్రాంతాల ప్రజలు వ్యవసాయ కూలీలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ బస్వంత్ కుమార్ తెలిపారు. శనివారం మండల పరిధిలోని బైరాపురం గ్రామపంచాయతీలో జరుగుతున్న అమృత సరోవర్ ఉపానులను పరిశీలించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో వలసలు వెళ్ళకుండా కూలీలు ఈ పనులను ఉపయోగించుకోవాలన్నారు. రోజుకు 257 రూపాయలు వచ్చే విధంగా కూలీలు పనులు చేసుకోవాలన్నారు. జాబ్ కార్డు ఉన్న ప్రతి కుటుంబము ఈ పనులను ఉపయోగించుకోవాలన్నారు. గ్రామాల్లో కూలీలకు ఉపాధి సిబ్బంది అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పీడీ రామాంజనేయులు, ఏపీ డి రఘునాథరెడ్డి, ఏపీఓ నాగిరెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఘనంగా వార్షికోత్సవం

విశాలాంధ్ర - అగళి : స్థానిక కస్తూరిబాగాంధీ విద్యాలయంలోను హాస్టల్లోను శనివారం ఘనంగా వార్షికోత్సవం నిర్వహించారు. ప్రత్యేకాధికారి నాగరాత్నమ్మ, హాస్టల్ వార్డెన్ సికిందర్ బాషా ఆధ్వర్యంలో ఆయా పాఠశాలలో వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మంటపం లో సరస్వతీ దేవి ప్రతిమ ను పెట్టి ప్రత్యేక పూజా కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు పదో తరగతి ఉత్తీర్ణత జీవితంలో వినూత్న మార్పును తీసుకువస్తుందన్నారు. ఇష్టపడి చదివి ఉన్నతస్థాయికి ఎదగాలన్నారు.ప్రాథమిక స్థాయి నుండి మాధ్యమిక స్థాయికి పదో తరగతి ఉత్తీర్ణతతోనే సాధ్యమన్నారు. ప్రతి విద్యార్థి పదవ తరగతిలో ఉత్తమ మార్కులను సాధించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు .ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.

పట్టా పగలే చోరీ

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని పుట్టపర్తి రోడ్డులో గల అలియాజ్ గ్రానైట్ అంగడిలో శనివారం సాయంత్రం పట్టపగలే ఓ గుర్తు తెలియని వ్యక్తి టేబుల్ కౌంటర్లో ఉంచిన మూడు లక్షల రూపాయలను దొంగతనం చేసి పరారయ్యాడు. ఈ సందర్భంగా ప్రొప్రైటర్ నూరు మహమ్మద్ మాట్లాడుతూ ఓ లారీ ద్వారా గ్రానైట్ను హమాలీల ద్వారా అన్లోడ్ చేస్తుండగా ఓ గుర్తు తెలియని వ్యక్తి తన టేబుల్ కౌంటర్లోని మూడు లక్షల నగదును చాకచక్యంగా దొంగతనం చేసి పరారయ్యాడని, సీసీ కెమెరాల ద్వారా అతని ఆచూకీ తెలిసే అవకాశం ఉందని వారు తెలిపారు. వెంటనే వన్ టౌన్ పోలీసులకు సమాచారం ఇవ్వగా ,ఎస్సై మహమ్మద్ రఫీ సంఘటన స్థలానికి చేరుకుని దొంగతనం జరిగిన తీరును పరిశీలించి, సీసీ కెమెరాలు కూడా పరిశీలించారు. నూరు మహమ్మద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నట్లు వన్ టౌన్ పోలీసులు తెలిపారు.

18న ప్రత్యేక లోక్ అదాలత్

విశాలాంధ్ర-హిందూపురం టౌన్: వైవాహిక సంబంధ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 18వ తేదీన ప్రత్యేక లోక అదాలత్ నిర్వహిస్తున్నట్లు స్థానిక ఆదరణ జిల్లా జడ్జి శైలజ తెలిపారు అలాంటి సమస్యలు కోర్టులో పెండింగ్లో ఉంటే పరిష్కరించుకోవాలని ఆమె సూచించారు శనివారం స్థానిక ఆవరణలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కాకుండా కోర్టుల చుట్టూ తిరుగుతున్న ఆయా వర్గాలు సమస్యలను సామరస్యంగా రాజీమార్గంలో పరిష్కరించుకోవచ్చు అన్నారు సాధ్యమైనంత ఎక్కువగా కేసులను పరిష్కరించినందుకు సహకరించాలన్నారు న్యాయమూర్తులు శ్రీధర్ స్పందన రాజ్యలక్ష్మి లతో అడిగి తెలుసుకున్నారు అవసరమైతే కక్షిదారులతోనే నేరుగా చర్చించి పరిష్కరించేందుకు సమావేశంలో నిర్ణయించారు.ఈ సమావేశంలో ఏజీపీ శ్రీనివాస్ రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు నాగప్ప, న్యాయవాదులు సిద్దు, రవికుమార్, అబ్దుల్లా, లోక్ అదాలత్ హేమావతి తదితరులు పాల్గొన్నారు.

టూరిజం ప్రైవేటు పరం చేస్తే సహించం

విశాలాంధ్ర-లేపాక్షి: ప్రభుత్వం ఇష్టారాజ్యాంగంగా సొంత మనుసుల కోసం ప్రభుత్వ టూరిజం హెూటల్స్ ను ప్రైవేటు పరం చేస్తే చూస్తూ ఊరుకోబోమని, లేపాక్షి టూరిజాన్ని ప్రైవేటపరం ఇట్టి పరిస్థితులను చేయనీయమని, టూరిజం శాఖ మంత్రి రోజమ్మ వెంటనే రాజీనామా చేయాలని టిడిపి నాయకులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ టూరిజం హెూటల్స్ ను ప్రైవేటు టెండర్లు పిలవడం పట్ల లేపాక్షి లో తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. శనివారం ఉదయం స్థానిక టిడిపి కన్వీనర్ జయప్ప ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నాయకులు ర్యాలీగా వెళ్లి నంది విగ్రహం దగ్గరున్న టూరిజం ముందు నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి ఆ శాఖ మంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా టిడిపి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి అంబికా లక్ష్మీనారాయణ కన్వీనర్ జయప్ప లు మాట్లాడుతూ గత కొద్ది నెలల క్రితం లేపాక్షి దేవాలయానికి వచ్చిన రోజమ్మ కొద్ది రోజుల్లోనే ఇలా టూరిజాన్ని ప్రైవేటుపరం చేయాలని చూడడం సిగ్గుచేటు అన్నారు. ప్రస్తుతం లేపాక్షి టూరిజం హెూటల్ లాభాల బాటలోనే నడుస్తుందని. 2 నుండి 3 లక్షల వరకు ప్రతినెల ఆదాయం ఉన్నప్పటికీ ప్రైవేటు వ్యక్తులకు టెండర్ పిలవడం అవగాహన లేని ప్రభుత్వానికి అర్థం కావాలన్నారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన దేవాలయానికి అందుబాటులో ఉండే ఈ హెూటల్ ప్రైవేటు వ్యక్తుల చేతిలో పెడితే దేవాలయానికి వచ్చే యాత్రికులు భక్తులు పర్యాటకులకు ఇబ్బందులు కలుగుతాయన్నారు. అందరికీ అందుబాటులో ఉండే విధంగా భోజనం ధరలు కానీ రాత్రి వేళల్లో బస చేసే రూముల అద్దె కూడా తక్కువగా ఉందన్నారు. ప్రైవేటు వ్యక్తుల చేతిలో పెట్టి ప్రశాంతంగా ఉన్న ప్రాంతంలో సమస్యలు సృష్టించద్దని వారు పేర్కొన్నారు. ప్రవేట్ చేయడం వల్ల ఈ టూరిజం లో విధులు నిర్వహిస్తున్న కొంతమంది ఉద్యోగులు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారన్నారు. వెంటనే లేపాక్షి టూరిజన్ని టెండర్ జాబితా నుండి తొలగించి ప్రభుత్వ పరంగా నడపాలని వారు సూచించారు. లేనిపక్షంలో మండల వ్యాప్తంగా ఉన్న ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలకు సిద్ధమవుతామని వారు హెచ్చరించారు.

కలెక్టర్ బస్వంత్ కుమార్ వినతి.....లేపాక్షి దేవాలయానికి కుటుంబ సభ్యులతో కలిసి వచ్చిన కలెక్టర్ బస్వంత్ కుమార్ కు టూరిజాన్ని ప్రైవేటు పరం చేయకూడదని స్థానిక టిడిపి నాయకులు వినతి పత్రం అందజేశారు. దీనిపై స్పందించిన కలెక్టర్ ఈ ఉత్తర్వులు తమ పరిధిలో లేవని మీరు ఇచ్చిన సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.

పీడీఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించండి

విశాలాంధ్ర-కొత్తచెరువు: పిడిఎఫ్ ఎమ్మెల్సీ పట్టపత్రుల అభ్యర్థి పోతుల నాగరాజును టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డిని గెలిపించాలని ప్రజాసంఘాల నాయకులు కొత్త చెరువులో ప్రచారం నిర్వహించారు. పట్టభద్రులను ఉపాధ్యాయులను కరపత్రాలు పంపిణీ చేసి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. వీరిని గెలిపిస్తే ప్రజల ఉద్యోగులు పక్షాన నిలబడి పోరాడుతారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు గంగాధర్, ముత్యాలు, పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ: పెనుకొండ నియోజకవర్గంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీఅభ్యర్థి కత్తి నరసింహారెడ్డి ని మరియు పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజు ని మొదటి ఓటు ప్రాధాన్యతతో గెలిపించాలని కోరుతూ శనివారం ప్రభుత్వ పాఠశాలలను, ప్రభుత్వ ఆఫీసులలోనూ మరియు పట్టభద్రులు కలిగిన ఏరియాలలోను నాయకులు తిరుగుతూ అభ్యర్థులుగా నిలబడిన వ్యక్తుల గురించి తెలియజేస్తూ వారికి మద్దతు తెలపండి అని ఓట్లను అభ్యర్థించారు. విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెనుకొండ నియోజకవర్గ కార్యదర్శి శ్రీరాములు, ఏ ఐ వై ఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి బిల్లుకుళ్లాయప్ప, సీపిఎంజిల్లా నాయకులు హరి, ఏఐఎస్ఎఫ్ నాయకుడు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలపై రాజకీయ పార్టీలకు అవగాహన

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ సబ్ కలెక్టర్ కార్యాలయం నందు శనివారం సబ్ కలెక్టర్ కార్తీక్ అధ్యక్షతన అన్ని రాజకీయ పార్టీలకు ఎమ్మెల్సీ ఎన్నికలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు వేసేటప్పుడు పోలింగ్ బూత్ లో వారు ఇచ్చే పెన్నులు మాత్రమే వాడాలని, ఓటు వేయడానికి వెళ్ళినప్పుడు ఒరిజినల్ గుర్తింపు కార్డులు ఒకటి తీసుకుని వెళ్లాలని, ఓటు వేసేటప్పుడు ప్రిఫరెన్షియల్ ఓటు ప్రాధాన్యత ఓటు క్రమ పద్ధతిలో వేయాలని, అలాగే పెనుకొండ మండలం నందు పట్టభద్రులు మొత్తం 1660 మంది ఉన్నారు. అలాగే ఉపాధ్యాయులు 96 ఓట్లు ఉన్నట్లు గుర్తించామని సబ్ కలెక్టర్ తెలిపారు. వీరికి జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాల నందు పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేశామని, ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని, రాజకీయ పార్టీల నాయకులకు వారి యొక్క అనుచరులకు తెలియ చేయాల్సిన బాధ్యత ఉన్నదని, బాధ్యత తీసుకొని రాజకీయ పార్టీలు అందరిని ఓటు హక్కు వినియోగించుకునే విధంగా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ సువర్ణ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శివశంకరప్ప, నగర పంచాయతీ కమిషనర్ వంశీకృష్ణ, భార్గవ, సబ్ కలెక్టర్ పరిపాలనాధికారి నాగరాజు, వైయస్ఆర్సీపీ తరపున మండల పరిషత్ అధ్యక్షులు గీతా రామ్మోహన్ రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ ఉమర్ ఫరూక్ ఖాన్, వైస్ చైర్మన్ సునీల్, కాంగ్రెస్ తరపున సిపిఐ, సిపిఎం తరఫున ఇతర రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృది చంద్రబాబుకే సాధ్యం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: రాష్ట్రం అభివృద్ధి బాటలో నడవాలంటే చంద్రబాబుకే సాధ్యమని ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం సాయంత్రం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ టిడిపి బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి మనమందరం ఓటు వేసి గెలిపించాలని వారు పిలుపునిచ్చారు. వైసిపి అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రభుత్వ ఉద్యోగులతో పాటు నిరుద్యోగులు ప్రజలు ఎన్నో ఇబ్బందులను, కష్టాలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. వైయస్సార్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అన్ని తుంగలో తొక్కుతూ మోసం చేయడం జరిగిందన్నారు. చేనేత రంగానికి చెందినవారు సొంత వృత్తిని వదులుకోలేక, అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నా కూడా పట్టించుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నేటి వైసిపి ప్రభుత్వం చేనేతలకు ఒక్క సబ్సిడీ కూడా ఇవ్వలేదన్నారు. ఉపాధ్యాయులు చేయని పనులు కూడా వారి చేత చేయించడంపై వారు మండిపడ్డారు. ప్రభుత్వం పై ఉన్న వ్యతిరేకతను చూపించాలంటే ఎమ్మెల్సీ ఎన్నికల ద్వారా చూపించాలని యువత ఉద్యోగ ఉపాధ్యాయులను వారు కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కమతం కాటమయ్య, కాచర్ల కంచన్న ,చారు గుండ్ల ఓబులేసు, మారుతి స్వామి, కృష్ణాపురం జమీర్ అహ్మద్ ,భీమనేని ప్రసాద్ నాయుడు, పల్లపు రవీంద్ర, బిల్లేసీన, తోట వాసుదేవా, ఇర్షాద్ పాల్గొన్నారు.

పోటా పోటీగా ప్రచారం

విశాలాంధ్ర-రొద్దం: స్థానిక మండలంలో పశ్చిమరాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మొదటి వేయాలని రాగి మేకలపల్లి లో, చర్ల చెరుకూరు, పెదమంతురు, చోలే మరి ప్రాథమిక జిల్లా పరిషత్ హై స్కూల్ నందు పట్టభద్రుల గ్రామాల్లో ఉన్న యువతను సత్య సాయి జిల్లా దేశం అధ్యక్షులు పెనుగొండ మాజీ ఎమ్మెల్యే బి.కె. పార్థసారథి, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ భూమి రెడ్డి రామ్ గోపాల్ రెడ్డి మొదటి ప్రాధాన్య ఓటు వేయాలని ప్రచారం చేపట్టారు. వైకాపా బలపరిచిన పశ్చిమ రాయలసీమ పట్ట భద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డికి ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిని గెలిపించండి

విశాలాంధ్ర-రొళ్ల: పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైకాపా అభ్యర్థి వెన్నుపూస రవీంద్రారెడ్డికి తొలి ప్రాధాన్యత ఓటు వేసి తమ పార్టీకి పట్టం కట్టాలని మడకశిర శాసనసభ్యులు డాక్టర్.ఎం.తిప్పేస్వామి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు కళాశాలలో సచివాలయ కార్యాలయాల్లో ప్రచారం నిర్వహించి రాయలసీమ గ్రాడ్యుయేట్ అభ్యర్థి వెన్నుపూస రవీంద్రారెడ్డిని గెలిపించాలని ఉపాధ్యాయులను మరియు సచివాలయ ఉద్యోగులను కోరుతూ వారికి కరపత్రాలు అందించి మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా వైయస్సార్ పార్టీ తరపున వెన్నుపూస రవీంద్రారెడ్డిని ముఖ్యమంత్రి ఎన్నిక చేసి ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నా రన్నారు. కావున అభ్యర్థి గెలుపుకు గ్రామాల్లో పట్టభద్రుల ఓటర్లను కలిసి ఎన్నికల్లో అభ్యర్థికి ఒకటవ ప్రాధాన్యత ఓటు వేయించి గెలిపించాలని తెలియజేశారు. సింగల్ విండో అధ్యక్షులు మోతిరామ్ నాయక్, సర్పంచ్ లు సదాశి వప్ప(రాజప్ప), చిన్నరంగప్ప, వైకాపా మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆంజనేయులు, మండల జెసిఎస్ కన్వీనర్ రంగనపల్లి నాగేంద్ర, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ అలుపనపల్లి శ్రీనివాస్, సోషల్ మీడియా కన్వీనర్ మహంతేష్, వైస్ సర్పంచ్ రవికుమార్, కాటప్ప, కో ఆప్షన్ సభ్యులు అల్లాబకాష్, వైకాపా నాయకులు నాగేష్, రంగారెడ్డి, శశికు మార్, ముద్దారెడ్డి, రవికుమార్, ఎం.డి నాగేంద్ర, ఎర్రగుంటప్ప, ఏ.టి స్వామి, ముడిపేగౌడ, నాగేంద్ర, మధు పాల్గొన్నారు.

హంస వాహనంపై ఖాద్రీశుడు

విశాలాంధ్ర-కదిరి: పట్టణంలో స్వయంభువుగా వెలసిన ఖాద్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు ఏటా ఫాల్గుణ మాసంలో ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ పక్షం రోజుల్లో శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీ నరసింహ స్వామి శ్రీదేవి, భూదేవి సమేతంగా రోజుకో అవతారంలో భక్తులకు దర్శనం ఇస్తారు.ఇందులో భాగంగా శ్రీవారు హంస వాహనంపై విశేష అలంకారంలో తిరుమాడ వీధులలో విహరిస్తూ భక్తులకు దర్శనం ఇచ్చారు. భక్తులు స్వామివారి వెంట భక్తి గీతాలు ఆలపిస్తూ కాయా కర్పూరం ఇచ్చి మొక్కలు తీర్చుకున్నారు. ఈకార్యక్రమానికి ఉభయ దారులుగా తోటం శెట్టి రాజగోపాల్ శెట్టి వ్యవహరించారు. ఆలయ చైర్మన్ జరిపిటి గోపాలకృష్ణ, ఆలయ కార్య నిర్వహణాధికారి పట్టెం గురు ప్రసాద్, పాలక మండలి సభ్యులు, పాల్గొన్నారు.

అక్రమ కేసులు ఉపసంహరించుకోవాలి

విశాలాంధ్ర-కదిరి: పాత్రికేయులపై పెట్టిన అక్రమ కేసులు ఉపసంహరించుకోవాలని ఆర్డీవో రాఘవేంద్ర కు కదిరి పాత్రికేయులు వినతి పత్రం అందచేశారు.గత నెలలో రెండు రాజకీయ పార్టీల గొడవలకు కారణంగా, లాఠీ ఛార్జ్ చేసి, వారి యొక్క సెల్ ఫోన్లు లాక్కోవడం జరిగిందని తెలిపారు. కదిరి సీఐ తమ్మిశెట్టి మధు అక్రమ కేసులు పెట్టి కేసులు నమోదు చేశారని ఈ కేసులను తక్షణం ఎత్తి వేయాలంటూ పాత్రికేయులు అమృత రాజు, షబ్బీర్, యల్లంరాజు, బాబ్జాన్,సాదిక్,సోమ శేఖర్ నాయుడు, రాము,రహంతుల్లా, రామ కృష్ణ పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌ను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: ధర్మవరం కోర్టులలో 18వ తేదీ జిల్లా జడ్జి ఆదేశాల మేరకు ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జ్ గీతావాణి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ లోక్ అదాలత్ లో కుటుంబ సమస్యలు, భరణం కేసులు, భార్యాభర్తల కేసులు మాత్రమే పరిష్కరించబడునని తెలిపారు.

ఓటు వినియోగం పై అవగాహన

విశాలాంధ్ర-కదిరి: ఎమ్మెల్సీ ఎన్నికలను పురస్కరించుకొని పట్టబద్రులు మరియు టీచర్ ఓటర్లు అందరు తమ ఓటును ఎలా ఉపయోగించుకోవాలి అనే అంశం పై అవగాహన కార్యక్రమము ఏర్పాటు చేసినట్లు ఆర్డీఓ రాఘవేంద్ర తెలిపారు. సోమవారం మధ్యాహ్నం 3:00 గంటలకు మునిసిపల్ కమిషనర్ కార్యాలయములో పట్టభద్రులు, ఉపాధ్యాయులు ఎమ్మెల్సీ ఎలక్షన్స్‌లో ఏ విధముగా ఓటు హక్కును వినియోగించుకోవాలో , బ్యాలెట్ పేపర్ పై అవగాహన కల్పించడానికి ఈ సమావేశము ఏర్పాటు చేశామని అర్హులైన పట్టభద్ర, ఉపాధ్యాయ ఓటర్లు అందరూ హాజరు కావాలన్నారు.

పాడి పరిశ్రమతో ఉపాధి పొందండి

విశాలాంధ్ర-కొత్తచెరువు: పాడి పరిశ్రమతో మహిళలు ఉపాధి పొందాలని పి ఆర్ డి ఎస్ కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని లింగారెడ్డి పల్లి గ్రామంలో ఫ్యాన్స్ సైతం లవ్ ఇన్ యాక్షన్ అమెరికాకు చెందిన వారి ఆర్థిక సహాయముతో పదిమంది మహిళలకు ఒక్కొక్కరికి 50వేల రూపాయలు రుణం మంజూరు చేసి ఆవులను పంపిణీ చేయడం జరిగిందన్నారు.ఈ రుణాలను వడ్డీ లేకుండా పాడి రైతులకు అందించడం జరిగిందన్నారు. ఈ ఆవులకు బీమా సౌకర్యం కూడా కల్పించడం జరిగిందన్నారు. ఏంజెల్ జిక్సన్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ బూత్ కన్వీనర్ల సమావేశం

విశాలాంధ్ర-హిందూపురం: ప్రశాంత్ నగరంలోని వైసీపీ కార్యాలయంలో ఎమ్మెల్సీ నియోజకవర్గ ఇన్చార్జ్. మహమ్మద్ ఇక్బాల్ ఆధ్వర్యంలో శనివారం నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న గ్రాడ్యుయేట్ పట్టభద్రుల ఎమ్మెల్సీ బూత్ కన్వీనర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్ మాట్లాడుతూ 13వ తేదీ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా, వైసీపీ పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రా రెడ్డికి తొలి ప్రాధాన్యత ఓటు వేయాలని, వైసీపీ అభ్యర్థి వెన్నపూస రవీంద్ర రెడ్డికి వేయించి అత్యధిక మెజారిటీతో ఆయనను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజి ఎమ్మెల్యే అబ్దుల్ ఘని, మున్సిపల్ చైర్పర్సన్ ఇంద్రజ, వైస్ చైర్మన్ జబిఉల్లా, పలువురు కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, బూత్ కన్వీనర్లు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కొరకు ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని వాటిని ప్రజలందరూ కూడా సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సతీమణి సుప్రియ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం 21 వ వార్డు సిద్దయ్యగుట్టలో గడపగడపకు అనే కార్యక్రమాన్ని వారు చేపట్టారు. అనంతరం ఇంటింటా తిరుగుతూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ నేటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేద ప్రజల కొరకు ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత వారికే దక్కిందన్నారు. రాష్ట్ర ప్రజలందరూ ఆయన వెంటే ఉన్నారని, మున్ముందు కూడా ప్రజలు ముఖ్యమంత్రిని రాబోయే ఎన్నికల్లో ఆశీస్సులను అందజేసి, మరింత మెజార్టీతో గెలిచేటట్లు సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి బాటలో నడిపేందుకు విశేష కృషిని కూడా జరుపుతున్నారని వారు తెలియజేశారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకే ఈ గడపగడప అనే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో 21వ వార్డు కౌన్సిలర్ కత్తెఆదిలక్ష్మి, ఇన్చార్జ్ కత్తే పెద్దన్న, సుభాన్ భాష, కన్వీనర్లు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.